Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
PRAJA TELEVISION
The People's Favour
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 204 | హైదరాబాద్ | బుధవారం 17 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## సాయం కాదు..
## భాగస్వామ్యం కావాలి

పరస్పర విశ్వాసం, పారదర్శకత పెంపొందించడంపై దృష్టిపెట్టాలి

కొందరి స్వప్రయోజనాల కోసం వాణిజ్యం, టెక్నాలజీ దుర్వినియోగం

దానితో దేశాల మధ్య 'విశ్వాస లోపం'

హోర్ముజ్ జలసంధి వద్ద భారత నావికులు ప్రాణాలు కోల్పోయారు

నావికుల భద్రత మనందరి బాధ్యత



# మెట్రోలో మంటలు!

## రేవంత్ వర్సెస్ కిషన్‌రెడ్డి.. మధ్యలో వచ్చిన బీఆర్ఎస్

- ఆరోపణలు.. ప్రత్యారోపణలు
- వేడెక్కిన తెలంగాణ రాజకీయం

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

హైదరాబాద్ మెట్రో రైలు రుణం విషయంలో రాజుకున్న మంటలు తెలంగాణ రాజకీయాలను వేడెక్కించాయి. నిండు వేసవిలో పార్టీల మధ్య ఆరోపణలు మరింత మంట పుట్టిస్తున్నాయి. కొన్ని రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డి వర్సెస్ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నట్లుగా సాగిన వ్యవహారంలో బీఆర్ఎస్ కూడా వచ్చి చేరింది. మెట్రో రైలు రుణం విషయంలో కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి బలమైన ఆరోపణలకు దిగారు. మంగళవారం ఆయన కిషన్‌రెడ్డికి బహిరంగ లేఖ కూడా రాశారు. ఇదే క్రమంలో తనపై వచ్చిన ఆరోపణలను కిషన్‌రెడ్డి తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అసలు రుణం విషయమే తనకు తెలియదని అంటున్నారు.

### రసవత్తరంగా పోరు..

హైదరాబాద్ మెట్రో రైలును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకునే వ్యవహారంలోనే ఈ పోరు సాగుతోంది. హైదరాబాద్ మెట్రో ఎల్‌అండ్‌టీ ఆధ్వర్యంలో నడుస్తుండగా, దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఇందుకోసం ఇరువర్గాల మధ్య డీల్ సెట్ అయింది. అలాగే, ఎల్ అండ్ టీకి చెల్లించాల్సిన మొత్తం రూ.13,615 కోట్లను రుణంగా ఇచ్చేందుకు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇండియన్ రైల్వేస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్ సీ) సూత్రప్రాయ అంగీకారం తెలిపింది. అయితే ఏమైందో తెలియదు గానీ.. ఆ రుణం నెలలు గడుస్తున్నా.. రుణం మంజూరు

- మిగతా 2వ పేజీలో

## 5 వేల పోస్టులతో
# మరో మోసం

### పోలీసు శాఖలో 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలి: కేటీఆర్



హైదరాబాద్, జూన్ 16 (ప్రజాతీర్పు): పోలీస్ శాఖలో 5 వేల పోస్టుల భర్తీ అంటూ ప్రభుత్వం మరో మోసానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ప్రకటనలో విమర్శించారు. దిల్‌సుఖ్‌నగర్‌లో తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ఉద్యోగాల భర్తీ కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువతపై, పోలీస్ అభ్యర్థులపై ప్రభుత్వం పోలీసులతో లాఠీఛార్జ్ చేయించడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఒకే ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 'మెగా నోటిఫికేషన్లు', 'జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. నేడు నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 20 వేలకి పైగా పోలీస్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, కేవలం 5 వేల పోస్టులతో చేతులు దులుపుకోవాలని చూడటం అన్యాయమన్నారు. సుదీర్ఘకా లంగా కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 20 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న అభ్యర్థులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభు త్వ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థులను, నిరుద్యోగులను పోలీసులతో అణగదొక్కడమే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ప్రజా పాలననా అని కేటీఆర్ ప్రశ్నించారు.



## నెతాన్యాహు మరింత
## బాధ్యతగా ఉండాలి

అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది

నియమాలు ఇజ్రాయెల్ గౌరవించాలి

హెజ్బుల్లాను అణచివేసే బాధ్యతను సిరియాకే వదిలేద్దాం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్, జూన్ 16: లెబనాన్ వ్యవహారంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజెమిన్ నెతాన్యాహు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ స్పష్టం చేశారు. జీ7 సదస్సు సందర్భంగా ఆయన ఇజ్రాయెల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ దేశంతో అత్యంత కీలకమైన

- మిగతా 2వ పేజీలో



### వాళ్ల శాఖల్లో ఏం జరుగుతుందో
# మంత్రులకే తెలియదు

## పొన్నం, అడ్లూరిలను ఉద్దేశించి హరీశ్‌రావు ఎద్దేవా

హైదరాబాద్, తిమ్మాపూర్ (మానకొండూర్), : ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు వారి శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లో ?

- మిగతా 2వ పేజీలో

## మేం రేవంత్‌కు..
# జవాబుదారీ కాదు!

### మేం తెలంగాణ ప్రజలకు జవాబుదారీ

మెట్రో ఫేజ్-2పై సీఎం తప్పుడు ఆరోపణలు

కిషన్ రెడ్డి వద్దంటే ప్రాజెక్టులు ఆగవు

మాకు రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదు

నేను అడ్డుకున్నానని ఏ మంత్రి చెప్పారు?

మెట్రో ఫేజ్-2కు 50:50 నిష్పత్తిలో సూత్రప్రాయంగా కేంద్రం అంగీకరించింది

ప్రాజెక్టుల విషయంలో మంత్రులను కలుస్తున్నాను

కేంద్ర మంత్రులను కలవడానికి మీతో వచ్చేందుకూ నేను సిద్ధమే: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

-2లో






## నీట్ పరీక్ష నేపథ్యంలో
# కేంద్రం ఆంక్షలు

ఈ నెల 22 వరకూ సేవల నిలిపివేత

30 వరకు మెసేజీల ఎడిటింగ్ కూడా..

నీట్ పేరిట మోసాలకు పాల్పడే ముఠాలను అడ్డుకోవటానికేనని వివరణ

నిషేధం ఉన్నా అందుబాటులోనే టెలిగ్రాం!

న్యూఢిల్లీ, జూన్ 16: నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'టెలిగ్రాం' వినియోగంపై కేంద్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. పరీక్ష ఈ నెల 21న జరగనుండగా.. 22వ తేదీ వరకూ ఆ ప్లాట్‌ఫాం సేవలను

- మిగతా 2వ పేజీలో



### మరో 3 రోజులు
## మండుటెండలే!

- సాధారణం కంటే ఎక్కువగానమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్‌లో అత్యధికంగా41.3 డిగ్రీల సెల్సియస్ నమోదు
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లోవడగాడ్పులు వీస్తాయన్నవాతావరణ శాఖ

హైదరాబాద్: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భగభగమంటు న్నాయి. సాధారణంగా జూన్ నెలలో ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదు కావాల్సి ఉండగా ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల

- మిగతా 2వ పేజీలో



# నిర్దిష్ట ప్రణాళిక ఉండాలి

## రైతులకు విత్తనాల పంపిణీ నుంచి పంట కొనుగోళ్లపై అవగాహన అవసరం

సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ

యాప్ ద్వారానే ఎరువుల కొనుగోలు

ఎరువుల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

రామగుండం ఎరువులు ఎక్కువగా తెలంగాణకే ..

ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల బృందం

వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాతీర్పు) : రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు ప్రత్యేక ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టంచేశారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్నిరకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారా బుక్ చేసే విధానం తీసుకురావాలని ఆదేశించారు. యాప్ ద్వారా రైతులు

- మిగతా 2వ పేజీలో

# మెట్రో మంటలు!

(మొదటి పేజీ తరువాయి)

కాలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రేవంత్ రెడ్డి...కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి అభ్యంతరంతోనే ఐఆర్ఎఫ్ సీ తన రుణాన్ని నిలిపివేసిందని సంచలన ఆరోపణ గుప్పించారు. తమ పార్టీ ప్రభుత్వం లేని కారణంగానే బీజేపీ సర్కారు తెలంగాణకు దక్కాల్సిన ఈ రుణాన్ని నిలిపివేసిందని కూడా ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మంగళవారం క్లారిటీ ఇచ్చేందుకు రంగంలోకి దిగారు. తెలంగాణ పట్లే కాకుండా ఏ రాష్ట్రం పట్ల కూడా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి గానీ, పక్షపాత వైఖరి గానీ చూపదని కిషన్ రెడ్డి అన్నారు. అయినా హైదరాబాద్ మెట్రోకు కేంద్రం ఇప్పటికే రూ.1,200కోట్ల మేర నిధులను అందించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రం నిధులు ఇచ్చిన ప్రాజెక్టుకు రుణం దక్కుతుందంటే తామెందుకు అడ్డుకుంటామని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఏదో రాజకీయంగా ఆరోపించాలి కాబట్టి నిందలు వేస్తున్నారే తప్పించి.. అందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాను పాటుపడుతున్న విషయం తెలంగాణ ప్రజలకు తెలుసునని ఆయన పేర్కొన్నారు.

### రేవంత్ టార్గెట్‌గా బీఆర్ఎస్

ఈ యుద్ధంలో తాజాగా బీఆర్ఎస్ కూడా వచ్చి చేరింది. రాష్ట్రానికి మంజూరు అయిన రుణాన్ని సాధించుకోలేని చేతగానితనాన్ని రేవంత్ రెడ్డి ఇతరులపైకి నెట్టుతున్నారని బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు,శ్రవణ్ ఆరోపించారు. ఏ విషయంలో అయినా తన మీదకు నెపం వచ్చిందంటే చాలు.. దానిని ఇతరుల మీదకు నెట్టడంలో రేవంత్ అగ్రగణ్యుడని వారు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారిద్దరూ రేవంత్ ను చేతగాని సీఎంగా అభివర్ణించడం గమనార్హం. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అనుమతులను ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా కేంద్రం నుంచి తీసుకుని రాలేని రేవంత్ సీఎం సీటులో కూర్చునే హక్కును కోల్పోయారని వారు ఆరోపించారు. మొత్తంగా ఈ మూడు పార్టీలు ఒకే అంశంపై వాదోపవాదాలు చేసుకుంటున్నాయి.

# వాళ్ల శాఖల్లో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియదు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నిర్వహించిన భారాస నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదులో పాల్గొన్న హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పెట్టే భోజనంలో రూ.2 వేల కోట్ల స్కాం జరిగిందని తానంటే.. పొన్నం, అడ్లూరి తాము కొన్నదే రూ.680 కోట్లు అని సవాలు విసిరారని.. వారిని చూస్తే జాలేస్తోందన్నారు. దుస్తులు, షూలు, టైలు రూ.1,200 కోట్లు.. ఉప్పులు, పప్పులు, కూరగాయలు, మాంసం, కోడిగుడ్లకు రూ.800 కోట్లతో టెండర్లు పిలిచారని.. రూ.2 వేల కోట్లతో టెండర్లు పిలిచిన విషయం కూడా మంత్రులకు తెలియకుంటే వీళ్లేం పాలన చేస్తున్నారో అర్థం కావడం లేదని దుయ్యబట్టారు.

### 'బోనస్ ఏడు రకాల సన్నాలకేనా?'

బోనస్ ఏడు రకాల సన్నాలకే పరిమితం చేస్తే.. మరి ఇప్పటికే నారు వేసిన రైతుల పరిస్థితి ఏమిటని హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని నిలదీశారు. "పంట బోనస్‌కు కోతలు, రైతన్నకు వాతలు పెట్టేందుకే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయశాఖపై సమీక్ష నిర్వహించినట్లా? ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్నిరకాల పంటలకు రూ.500 బోనస్ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక 33 రకాల సన్నాలకు పరిమితం చేసింది. ఇప్పుడు దాన్ని 7 రకాలకు తగ్గించింది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# మరో 3 రోజులు మండుటెండలే!

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 3 డిగ్రీల నుంచి 6 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే అత్యధికంగా ఆదిలాబాద్‌లో 41.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. 20 జిల్లాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు రోజులు కూడా ఉష్ణోగ్రతలు ఇదే తరహాలో నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలతోపాటు వడగాడ్పులు వీస్తాయని వివరించింది. నాలుగు రోజుల తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని, రుతుపవనాల కదలికలు చురుకుగా ఉంటే వేగంగా రాష్ట్రమంతటా విస్తరిస్తాయని తెలిపింది. రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# నెతాన్యాహు మరింత బాధ్యతగా ఉండాలి


(మొదటి పేజీ తరువాయి)

అవగాహనా ఒప్పందం ఖరారు కావడానికి కేవలం రెండు గంటల ముందే ఇజ్రాయెల్ సైన్యం భీకర దాడి చేసిందని, ఆ దాడి తనకు ఏమాత్రం నచ్చలేదని ట్రంప్ వెల్లడించారు. సరిహద్దుల్లో ఇజ్రాయెల్ మరింత నిగ్రహాన్ని ప్రదర్శించక తప్పదని ఆయన హితవు పలికారు. ఇజ్రాయెల్ చాలాకాలంగా హెజ్బుల్లాతో పోరాడుతోందని.. ఈ క్రమంలో అక్కడ చాలా మంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేశారు. హెజ్బుల్లా ముప్పును అణచివేసే బాధ్యతను సిరియా దేశానికే వదిలేయాలని, ఈ విషయాన్ని ఇప్పటికే ఇజ్రాయెల్‌కు సూచించినట్లు ట్రంప్ గుర్తు చేశారు. ఇజ్రాయెల్ దేశ రక్షణలో వాషింగ్టన్ కీలక పాత్ర పోషిస్తుందన్న విషయాన్ని నెతాన్యాహు గ్రహించాలన్నారు. అమెరికా అండగా నిలబడకపోతే అసలు ఇజ్రాయెల్ మనుగడలో ఉండేది కాదని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా తాను అధ్యక్షుడిగా లేకపోతే ఇజ్రాయెల్ ఉనికి సాధ్యమయ్యేది కాదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ దేశ ప్రయోజనాల కోసం తాను చేసిన రక్షణ పరమైన పనులను చేయడానికి గతంలో ఏ ఇతర అమెరికా అధ్యక్షుడు కూడా ముందుకు రాలేదని ఆయన గుర్తు చేశారు.

### ఒప్పందాన్ని త్వరలో అధికారికంగా వెల్లడిస్తాం

ఇరాన్ దేశంతో అమెరికాకు కుదిరిన ప్రాథమిక అవగాహన ఒప్పందం ఇప్పుడు పూర్తిగా పూర్తయిందని ట్రంప్ ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తానని ఆయన చెప్పారు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఆయన ఈ విషయాలను పంచుకున్నారు. ఇరాన్ ఇకపై అణ్వా యుధాలు కలిగి ఉండదని.. అందుకు ఇరాన్ అంగీకరించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఇరాన్ అణు ఆయుధాన్ని తయారు చేయకుండా అడ్డుకునే ఒక బలమైన గోడ లాంటిదని ట్రంప్ అభివర్ణించారు. గతంలో ఒబామా హయాంలో కుదిరిన ఒప్పందం అణు ఆయుధాల తయారీకి రహదారిలా ఉంటే.. తమ ఒప్పందం దానికి పూర్తి అడ్డుకట్ట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఇరాన్ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తే ఆ దేశం పూర్తిగా నాశనమవుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ కు అమెరికా 300 మిలియన్ డాలర్లు చెల్లించనుందన్న వార్తలను ట్రంప్ ఖండించారు. రాబోయే రోజుల్లో రెండవ దశ చర్చలు మరింత వేగంగా సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# సాయం కాదు..భాగస్వామ్యం కావాలి



న్యూఢిల్లీ, జూన్ 16: ప్రపంచం ప్రస్తుతమున్న దాత, గ్రహీత విధానం నుంచి పరస్పర ఐక్యత, సమానత్వంతో కూడిన భాగస్వామ్యాల దిశగా మళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. పరస్పర విశ్వాసం, పారదర్శకత పెంపొందించడంపై ప్రపంచదేశాలు దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. హోర్ముజ్ జలసంధి సమీపంలో కొందరు భారత నావికులు ప్రాణాలు కోల్పోయారని.. నావికుల భద్రత ప్రపంచ దేశాల బాధ్యత అని స్పష్టం చేశారు. ఇటీవల హోర్ముజ్ సమీపంలో నౌకలపై అమెరికా బలగాలు దాడులు చేయడంతో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మోదీ దాన్ని ప్రస్తావిస్తూ వారి భద్రత అవసరాన్ని నొక్కిచెప్పారు. అదే సమయంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన, ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో.. పరస్పర విశ్వాసం, గౌరవం అంశాలను మోదీ ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో 'కొత్త భాగస్వామ్యాల నిర్మాణం, ప్రపంచ ఐక్యతను పునరుద్ధరించడం' అంశంపై చర్చలో మోదీ ప్రసంగించారు. "గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రపంచ సమాజంపై ఎన్నో ఆశలు ఉన్నాయి. సాయం పొందేవారుగా కాకుండా.. ప్రపంచ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాయి. ఇందుకోసం వారికి సహాయం కాదు.. నిజమైన భాగస్వామ్యం కావాలి. దాత-గ్రహీత అనే ఆలోచనను దాటేసి.. సమాన భాగస్వాములుగా పనిచేయాలి. పరస్పర గౌరవంపై భాగస్వామ్యాలు ఉండాలి. కొందరు స్వప్రయోజనాల కోసం వాణిజ్యాన్ని, టెక్నాలజీని దుర్వినియోగం చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా 'విశ్వాస లోపం' నెలకొంది. ప్రపంచం వనరుల కొరతతో కాదు.. విశ్వాస లోపంతో బాధపడుతోంది. మన భాగస్వామ్యాల భవిష్యత్తు ఈ విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పడంపైనే ఆధారపడి ఉంది." అని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలపై భారత దృక్పథం 'వసుధైక కుటుంబం' అనే తత్వంపై ఆధారపడి ఉందని.. అందరి సంక్షేమమే, అందరి సంతోషమని స్పష్టం చేశారు. భారత్ నేతృత్వం వహిస్తున్న 'ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్, మిషన్ లైఫ్, ఏక్ పేడ్ మా కే నామ్' వంటివాటిలో మానవతే ప్రథమం అన్న విధానాన్ని అనుసరించిందని వివరించారు. ఉద్రిక్తతలు, యుద్ధాలకు చర్చలు, దౌత్యం, అంతర్జాతీయ సహకారంతోనే పరిష్కారాలు లభిస్తాయని భారత్ విశ్వసిస్తోందని మోదీ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో శాంతి ప్రయత్నాల్లో పురోగతిని మోదీ స్వాగతించారు. హోర్ముజ్ మూసివేతతో ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడిందని గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో ఎందరో భారతీయ నావికులు ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ప్రపంచ వాణిజ్యాన్ని అనుసంధానం చేస్తున్న నావికులకు భద్రత కల్పించడం, వారిని కాపాడటం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. సుస్థిర, సమ్మిళిత ప్రపంచ అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని చెప్పారు.

# నిర్దిష్ట ప్రణాళిక ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని చెప్పారు. ఎంసీహెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో మంగళవారం వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి , వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, సివిల్ సప్లయ్ శాఖ ఎండీ , ప్లానింగ్ విభాగం కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు.

### రైతుల వివరాలు, పంటల నమోదు చేయాలి

విత్తనాల పంపిణీ మొదలు పంట వేసినప్పటి నుంచే అన్ని గ్రామాల్లో రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. పంట ఉత్పత్తుల అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుందన్నారు. 'క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు ఈ ప్రక్రియకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటుంది. ఏ రైతు ఏ పంట వేశాడు. ఏ గ్రామంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయనే వివరాలు కచ్చితంగా క్షేత్ర స్థాయి పరిశీలనతో నమోదు చేయాలి' అని సీఎం చెప్పారు. కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలను అనుసరించి రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

### సబ్సిడీపై సన్న వడ్ల విత్తనాలు

7 రకాల సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. రైతు వేదికల్లోనే సన్న వడ్ల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు వేదికలను ఇకపై రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాల్లో వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగించాలని ఆదేశించారు.

### సాంకేతికత వినియోగం పెంచుకోవాలి

వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయం తో పనిచేయాలని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయ నం చేయాలని, రైతులకు ఉపయోగంగా ఉంటే మరింత విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. ఖరీఫ్‌కు అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడు కేంద్రానికి లేఖలు రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీఎం సూచించారు.

# మేం రేవంత్‌కు.. జవాబుదారీ కాదు!

హైదరాబాద్, జూన్ 16: తను వద్దం టే ప్రాజెక్టులు ఆగవని, ఎవరికోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. తెలంగా ణకు వచ్చే ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి బీజేపీకి లేదని, కాంగ్రెస్‌కే ఉండొచ్చని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి ప్రాజెక్టులను అడ్డుపడుతున్నారనడం సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని, తనతోపాటు ప్రధాని మోదీకి.. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రె స్ పాఠాలు, సర్టిఫికెట్ అవసరంలేదని, తాము రేవంత్ రెడ్డికి జవాబుదారీ కాదని, తెలంగా ణ ప్రజలకు జవాబుదారీగా ఉంటామ న్నారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశానికి ఎప్పుడొచ్చినా.. తాను కూడా కలిసి వస్తానని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాల్లేవని ఆయన స్పష్టంచేశారు. మెట్రోకు సంబంధించి ఫైనాన్షియల్ ఫీజిబిలిటీ, టెక్నికల్ ఫీజిబిలిటీ విషయంలో కూర్చు ని చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికార నివాసంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మెట్రో ఫేజ్-2ను తను అడ్డుకున్నానని ఆరోపించిన సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి తప్పుడు సమాచారాన్ని ఇచ్చే చేసే ప్రయత్నం చేస్తున్నారని, తాను తరచుగా తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర మంత్రులను కలుస్తున్నానని చెప్పారు.

### ఏనాడూ అడ్డుకోలేదు..

సీఎం రేవంత్‌రెడ్డి గత కొన్నిరోజులుగా.. మెట్రోప్రాజెక్టు విషయంలో అనేక రకాలుగా తన మీద తప్పుడు ఆరోపణలు చేస్తు న్నారని, గత ఏడేళ్లుగా కేంద్ర సహాయమంత్రిగా, కేబినెట్ మంత్రిగా తాను తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేశానని, తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరగాలనే కోరుకున్నాను తప్ప ఏనాడూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 విషయంలో తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫేజ్ 2 విషయంలో 50:50 నిష్పత్తిలో ముందుకెళ్లాలని సూత్రప్రాయంగా అంగీకరించిందని, ఈ విషయాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తనతో, సీఎం రేవంత్ రెడ్డి కలిసినప్పుడు కూడా తెలియజేశారన్నారు. మెట్రో ఫేజ్ కేంద్ర ప్రభుత్వం రూ.1,250 కోట్లు ఇచ్చిందని, మోదీయే స్వయంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేశారు. దేశంలోని మిగిలిన నగరాల్లాగే.. హైదరాబాద్ విషయంలోనూ.. సాంకేతికతంగా చర్చించి కేంద్రం సహకరిస్తుందని, అంతే తప్ప కిషన్‌రెడ్డి ఆపమంటే ఆపరన్నారు. తాను.. కేంద్రమంత్రులను కలిసి నిధులు రా కుండా ఆపానని సీఎం విమర్శించారని, తా ను కేంద్రమంత్రి ఖట్టర్‌ని కలిసిన ప్రతిసారి మీడియాలో, సోషల్ మీడియాలో వివరాలు పెట్టానని, తాను కలిసిన తేదీలను.. తనకే సీఎం మళ్లీ చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

### ప్రాజెక్టులకు కేంద్ర సహకారం ఉంటుంది..

తెలంగాణ అభివృద్ధి పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని, ఈ విషయంలో తనకు, మోదీ, కేంద్ర ప్రభుత్వానికి.. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి సర్టిఫికెట్లు అవసరం లేదని మండిపడ్డారు. తాను తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉంటానని, తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులైనా, రైల్వేలైనా.. ఇతర మౌలికవసతుల ప్రాజెక్టులైనా, అభివృద్ధి పనులైనా.. కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ బిడ్డగా తాను ఉద్యమాలు చేశానని, అమరణ నిరాహార దీక్ష చేశానని, బిల్లు పాసైన తర్వాతే దీక్ష విరమించినట్లు ఆయన గుర్తు చేశారు. తెలంగాణ విషయంలో, అభివృద్ధి విషయంలో ఎవరి సూచనలు మాకు అవసరం లేదని, రూ. 1.75 లక్షల కోట్లతో జాతీయ రహదారుల ప్రాజెక్టులు తెలంగాణలో నిర్మించామని, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, 42 రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులు ఇలా అనేక అభివృద్ధిపనులు చేశామన్నారు.

# నీట్ పరీక్ష నేపథ్యంలో కేంద్రం ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా నిలిపివేసింది. అనంతరం సేవలు పునఃప్రారంభమైనా.. 30వ తేదీ వరకూ మెసేజీ ఎడిటింగ్ సేవలు అందుబాటులో లేకుండా చర్యలు తీసుకోవాలని టెలిగ్రాంను ఆదేశించింది. నీట్ పరీక్షకు సంబంధించిన మోసాలకు పాల్పడే ముఠాలను అడ్డుకోవటానికి, అవాస్తవాల ప్రచారాన్ని నిరోధించటానికే ఈ చర్యలు తీసుకున్నామని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార మంత్రిత్వశాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. నీట్ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) సిఫారసుల మేరకు ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. దీనిపై ఎన్‌టీఏ హర్షం వ్యక్తం చేసింది. పరీక్షను పూర్తి సురక్షిత వాతావరణంలో నిర్వహించటానికి ఈ చర్యలు తోడ్పడుతాయని తెలిపింది. విద్యార్థులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు జారీ చేసిన కొన్ని టెలిగ్రాం చానళ్లను ఇప్పటికే నిలిపివేశామని గుర్తు చేసింది. నీట్ ప్రశ్నపత్రాలను విక్రయిస్తామంటూ టెలిగ్రాంలో కొందరు ప్రచారం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇవన్నీ తప్పుడు ప్రచారాలని ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ స్పష్టం చేశారు. టెలిగ్రాంలో పాత మెసేజీలను ఎడిట్ చేసి, పాత తేదీతోనే పంపించే సదుపాయం ఉందని, దీనివల్లే పేపర్ లీకేజీ వంటి ప్రచారాలకు ఇది ఉపయోగపడుతుందని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి తెలిపారు. నీట్ ప్రశ్నపత్రాలను విక్రయిస్తామంటూ ప్రచారం చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను సోమవారం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ప్లేస్టోర్ నుంచి టెలిగ్రాం యాప్‌ను గూగుల్ తొలగించింది. యాపిల్ కూడా తొలగించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే, ప్రభుత్వం నిషేధం విధించినా కూడా దేశవ్యాప్తంగా పలువురికి టెలిగ్రాం సేవలు అందుబాటులోనే ఉన్నాయి. దీనికి.. సాంకేతిక అంశాలే కారణమని నిపుణులు అంటున్నారు. సాధారణంగా ప్రభుత్వం ఏదైనా వెబ్‌సైట్‌ను, యాప్‌ను నిషేధిస్తే ఆ మేరకు జియో, ఎయిర్‌టెల్ వంటి ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ఐఎస్‌పీ) చర్యలు తీసుకుంటాయి. నిషేధం అమలవుతుంది. కానీ, టెలిగ్రాం దీనికి భిన్నంగా పని చేస్తుందని, భారత్‌లోని ఐఎస్‌పీలు దానిని అడ్డుకోలేవని చెబుతున్నారు.

### ఇది బ్యాండ్ ఎయిడ్ పరిష్కారం

టెలిగ్రాం మీద ప్రభుత్వం ఆంక్షలు విధించటంపై 'ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్' అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది 'బ్యాండ్ ఎయిడ్ (పైపూత) పరిష్కారం'లా ఉందని, పరీక్షల్లో జరిగే అవినీతిని ఎదుర్కోవటానికి ఇది సరైన చర్య కాదని విమర్శించింది. 'సమాచార సాంకేతికత చట్టం, 2000'లోని సెక్షన్ 69ఏ ప్రకారం ఆంక్షలు విధిస్తున్నామన్న కేంద్రం ప్రకటనను ప్రస్తావిస్తూ.. ఏదైనా ఒక సమాచార మూలంపైన మాత్రమే ఆంక్షలు విధించే అధికారాన్ని ఈ చట్టం ఇస్తోందని, అంతేగానీ, మొత్తం ప్లాట్‌ఫాంనే నిషేధించటానికి వీల్లేదని తెలిపింది. సీబీఎస్ఈ ఆన్‌స్క్రీన్ మార్కింగ్ సిస్టమ్‌లో ఉన్న లోపాలను వెల్లడించి వార్తల్లోకెక్కిన టీనేజీ యువకుడు నిసర్గ అధికారి.. నిషేధం విధించినా కూడా టెలిగ్రాం వినియోగాన్ని అడ్డుకోవటం సాధ్యం కాదని, ప్రాక్సీలు తదితర మార్గాల్లో దానిని వాడుకునే సౌలభ్యం ఉంటుందని, టెలిగ్రాంను అలా డిజైన్ చేశారని వివరించారు. 12వ తరగతి పూర్తి చేసిన నిసర్గ ఇటీవలే ఐఐటీ ఖరగ్‌పూర్‌లోని సైబర్ సెక్యూరిటీ, సైబర్ డిఫెన్స్ ఇన్నోవేషన్ సెంటర్‌లో కాంట్రాక్టు పద్ధతిన ఇంజనీర్‌గా చేరారు. కాగా, టెలిగ్రాంపై ప్రభుత్వ ఆంక్షల మీద సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

### భద్రతా చర్యలతో విద్యార్థులపై ఒత్తిడి: అన్నామలై

నీట్ రీ ఎగ్జామ్ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న భద్రతా చర్యలు అతిగా ఉన్నాయని, వాటి వల్ల విద్యార్థుల మీద మరింత భారం పడుతుందని, వారు ఒత్తిడికి గురవుతారని బీజేపీకి ఇటీవలే రాజీనామా చేసిన తమిళనాడుకు చెందిన నాయకుడు అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష కోసం రెండంచెల సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత, వాయుసేన విమానాల ద్వారా ప్రశ్నపత్రాల రవాణా, ఏఐ పర్యవేక్షణలో నాలుగంచెల సీసీటీవీ నిఘా, పరీక్షకేంద్రంలోకి వెళ్లే విద్యార్థులకు బయోమెట్రిక్, ముఖ గుర్తింపుతోపాటు పలు రౌండ్ల తనిఖీలు వంటివి విద్యార్థుల మీద తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తాయన్నారు. ఈ విమర్శలను బీజేపీ ఖండించింది. ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా పరీక్షను నిర్వహించటం కోసమే ఈ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు తీసుకున్నారని తెలిపింది.



## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం

(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు) జూన్ 16

బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని గాయత్రి యజ్ఞం నిర్వహించి, విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు.గుజిరిగల్లి గ్రామంలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది.ఈ సందర్భంగా గాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు అందంగా అలంకరించారు.నూతన విద్యార్థులకు పాఠశాల ఆచార్యులు,కమిటీ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్, పాఠశాల సమితి అధ్యక్షుడు శివకుమార్ బచ్చువార్,సభ్యుడు తోట రాము,మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పేరుగు నవీన్ తదితరులు హాజరయ్యారు.పాల్గొన్న నాయకులు విద్యార్థులకు శుభాకాంక్షలుతెలిపారు.కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి, ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం ఆటపాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈవిద్యాసంవత్స ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు,కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.



## ప్రధాని వికసిత్ భారత్ - 12 సంవత్సరాల సుపరిపాలనపై మేధావుల సదస్సు

కోరుట్ల జూన్ 16 (ప్రజాతీర్పు)

ప్రధానమంత్రి వికసిత్ భారత్ -- 12 సంవత్సరాల సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న మేధావుల సదస్సును విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించబడనుంది. జూన్ 18, 2026న సాయంత్రం 6 గంటలకు కోరుట్లలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి అరవింద్, పాల్వాయి హరీష్ బాబు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లు, సామాజిక సేవకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, కోరుట్ల పట్టణ ప్రజలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ పత్రికా సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశంలో మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జగిత్యాల జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గిన్నెల శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, కలాల సాయి చందు, తులసి కృష్ణ, బెక్కం అశోక్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మైదం సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ, ఉప్పులూరి రాఘవులు, బీజేవైఎం నాయకులు ధమ్మా సంతోష్, బాల్క ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పెల్లి ప్రభుత్వఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....

### నిర్మాణంలో ఉన్న నూతన భవన పనుల పురోగతి పరిశీలన

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 16.



మంగళవారం మెట్ పెల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు మరియు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా ఆసుపత్రి కో- ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం
- సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాలపై గ్రామస్థులకు అవగాహన
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 16(ప్రజాతీర్పు ):

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నర్సాపూర్ (జి) మండలం కుస్లీ గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనుమతులు లేకుండా నడుపుతున్న 43 ద్విచక్ర వాహనాలను,8 ఆటోలను స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఎస్పీ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగావ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గుడుంబా, తెల్లకల్లు వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు కుటుంబాలు, సమాజాన్ని నాశనం చేస్తాయని తెలిపారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్మల్ జిల్లా ఏర్పడ్డాక మొట్ట మొదటి సారిగా ఒక ఎస్పీ,తమ గ్రామానికి వచ్చినందుకు కుస్లీ వాసులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ లు గణేష్, శ్రీకాంత్, రవీందర్, లింబాద్రి,పోలీసు,సిబ్బంది, సర్పంచ్,ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

### రంగధాముని పల్లి అంగన్వాడి కేంద్రంలో

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 16

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లి గ్రామంలో మంగళవారం రోజున అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం.ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరఫున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు.ఆటపాటల ఆధునిక విద్య చిన్నారుల మేధోవికాసం కోసం సుమారు 57 రకాల ఆధునిక ఆట మరియు విద్యా వస్తువులతో కూడిన 'లెర్నింగ్ కిట్స్' మరియు సరికొత్త పాఠ్యపుస్తకాలను కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు.పౌష్టికాహార భరోసా అంగన్‌వాడీకి వచ్చే పిల్లలందరికీ ప్రతిరోజూ ఉదయం పాలతో పాటు అత్యంత రుచికరమైన, శుభ్రమైన వేడి వేడి అన్నం, పప్పు మరియు కోడిగుడ్లను మెనూ ప్రకారం అందిస్తారు.ఉచిత ఆరోగ్య పర్యవేక్షణ కేంద్రాల్లో చేరిన పిల్లలకు క్రమం తప్పకుండా ఎత్తు,బరువుల కొలత తీయడంతో పాటు సమయానికి వ్యాక్సినేషన్ మరియు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు.స్కూల్ రెడీనెస్ సర్టిఫికెట్, అంగన్‌వాడీలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఒకటో తరగతిలోకి వెళ్లే పిల్లలకు ప్రభుత్వం అధికారికంగా విద్యారంభ ధృవీకరణ పత్రాలను అందజేస్తుంది.తల్లిదండ్రులకు విజ్ఞప్తి,ప్రైవేట్ ప్లే-స్కూల్స్ ఫీజుల భారం నుంచి తప్పించుకుని,ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో కల్పిస్తున్న ఈ ఉచిత కార్పొరేట్ స్థాయి వసతులను,నాణ్యమైన చదువును స్థానిక తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు .గ్రామపంచాయతీ. సెక్రటరీ, స్రవంతి గ్రామ సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ కుమార్ , వార్డ్ నెంబర్లు.అంగన్వాడి. టీచర్లు.కె రమ. జి రాజేశ్వరి. ఆయాలు లక్ష్మి భారతి. పిల్లలు తల్లులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

## అమ్మ మాట అంగన్వాడి బాట

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 16



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో మంగళవారం రోజున అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం.ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరఫున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ, తిరుపతి. గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ ఉప సర్పంచ్ మస్కమ్ ఆంజనేయులు వార్డ్ మెంబర్లు అంగన్వాడి టీచర్లు హరిత. లాల్ బి.హెచ్ఎం శ్రీనివాస్.ఉర్దూ స్కూల్ మేడం , వివోలు. ఆశ వర్కర్లు.పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.



## ఎన్‌ఆర్‌ఐ నవ్యశ్రీ గౌడ్ దాతృత్వం ఇద్దరు పేద పిల్లలకు ఫీజు చెల్లింపు

(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 16

నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ యువతి ఆకుల నవ్యశ్రీ గౌడ్, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు పేద విద్యార్థుల 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఫీజును చెల్లించి, వారి విద్యాభ్యాసానికి అండగా నిలిచారు.అమెరికాలో ఉద్యోగం చేస్తున్న నవ్యశ్రీ గౌడ్, విద్యాదానమే మహాదానమని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి పూర్తి ఫీజును చెల్లించేందుకు ప్రతి సంవత్సరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తాను కూడా పేదరికం నుంచి కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగం సాధించినట్లు ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు.ఈ విద్యా సంవత్సరానికి గాను ఠాకూర్ నవ్యశ్రీ (తండ్రి రాజు సింగ్), వరుణ్ తేజ్ గౌడ్ (తండ్రి బాలాజీ) అనే ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు. వారిద్దరి మొత్తం వార్షిక ఫీజు రూ.32,400 ను నవ్యశ్రీ గౌడ్ చెల్లించారు. ఈ సహాయం విద్యార్థుల విద్యాభ్యాసం నిరంతరాయంగా కొనసాగడానికి దోహదపడుతుంది.తన అమ్మమ్మ కీ.శే.ముష్కం వినోద, తాతయ్య కీ.శే. ఆకుల సత్యనారాయణ గౌడ్, జ్ఞాపకార్థం ఈ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు నవ్యశ్రీ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆమెతో ఫోన్‌లో మాట్లాడి, ఆమె దాతృత్వాన్ని అభినందించారు.నవ్యశ్రీ గౌడ్ చేసిన సహాయానికి, ఆమెను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తాయని వారు కొనియాడారు.

## ప్రైవేట్ ఫీజులపై నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎరుకల రాజన్న విజ్ఞప్తి

(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 16:



రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజాస్వామిక ఉద్యమాల మిత్రుడు ఎరుకల రాజన్న కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై పర్యవేక్షణ పెంచాలని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత ఫీజు నియంత్రణ విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ప్రతి తరగతికి సంబంధించిన ఫీజుల వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు స్పష్టంగా కనిపించేలా పాఠశాలల నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలి. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఎంటెక్ తదితర కోర్సులకు సంబంధించిన ఫీజులను కళాశాలల ఆవరణలో బోర్డుల ద్వారా వెల్లడించాలి. పుస్తకాలు, యూనిఫాంలు, బూట్లు తదితర వస్తువుల ధరలను కూడా ముందుగానే ప్రకటించాలి. విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించే నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని, లేనిపక్షంలో తల్లిదండ్రులు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాజన్న పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం తల్లిదండ్రులు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 16(ప్రజాతీర్పు ):

గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది, ఓపి విభాగం, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, విభాగాలు, పలు వార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు.అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణాజరగకూడదన్నారు. నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసిల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 2 క్రెడిట్ల ఏఐ శిక్షణ తరగతులు





**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 16**

విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు మేధోశక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో కృత్రిమ మేధస్సు,పై ప్రత్యేక శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,నిర్మల్,నుండి పి. స్వాతి మేడం మాస్టర్ ట్రైనర్‌గా హాజరై విద్యార్థులకు ఏఐ యొక్క ప్రాముఖ్యత, వినియోగం మరియు భవిష్యత్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సమర్థవంతంగా. వినియోగించుకునే విధానాలను వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.కె. రఘునాథ్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, విద్యార్థులు,ఏఐసాంకేతికతనునేర్చుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఏఐను సద్వినియోగం చేసుకుంటే విద్యా, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ఏఐ కోఆర్డినేటర్లు డా. కల్పన, డా.జె.ఓం ప్రకాష్, కె.దివ్య విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తూ శిక్షణ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. భీమారావు, డా. పవన్ కుమార్, డా.శంకర్, డా. రవికుమార్, ఎ.రాజు,డా. సంతోష్, డా.నహేద, అర్షియా సుల్తానా,వహీద్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఏఐపై ఆసక్తిని కనబరిచారు.రెండు రోజులపాటు నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ శిక్షణఅనంతరం.విద్యార్థులకు కళాశాల కోఆర్డినేటర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అనంతరం జూలై 1 నుండి 15 రోజుల పాటు ప్రభుత్వ పాఠశాలల్లో "అన్న అక్క మెంటర్షిప్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏఐపై అవగాహన తరగతులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.



## ఎస్సారెస్పీ భూముల్లో అక్రమ మొరం తరలింపుపై ఆర్డీవోకు వినతి

**కోరుట్ల జూన్ 16 (ప్రజాతీర్పు)**

ఎస్సారెస్పీ (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) కాలువల ఇరుపక్కల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ ఆర్డీవోకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ, కోరుట్ల పట్టణ శివారులోని సంగెం, నాగులపేట, గుమ్లాపూర్, మాచాపూర్ తదితర గ్రామాల పరిధిలో ఎస్సారెస్పీ కాలువల ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూముల్లోని మొరమును కొందరు అక్రమంగా తవ్వి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి, ప్లాట్ల చదునీకరణ, నూతన గృహాల నిర్మాణాల కోసం ఈ మొరమును విక్రయిస్తూ కొందరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వానికి చెందిన ఎస్సారెస్పీ భూములను ఆక్రమించి కొందరు వ్యక్తులు పంట పొలాలు, తోటలు సాగు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు అధికారులు వెంటనే స్పందించి అక్రమ మొరం తవ్వకాలను అరికట్టాలని, ఆక్రమణలకు గురైన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల సాయన్న, లింగంపల్లి నరేష్, జాగర్ల నరేష్, శనిగారపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పం మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 16**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను సీఐ హనుక్ ను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించి,రూరల్ సర్కిల్ కార్యాలయ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, కేసుల దర్యాప్తు పురోగతికి సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.పోలీసు విధుల పట్ల అంకితభావంతో ఉండాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.గ్రేవ్ కేసుల్లో జాప్యం లేకుండా నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచాలని తెలిపారు.విచారణ, దర్యాప్తు సమయంలో భౌతిక సాక్ష్యాలతో పాటు సాంకేతిక ఆధారాలను కూడా వినియోగించాలని సూచించారు.నేరాల నియంత్రణ, దొంగతనాల నిర్మూలన కోసం అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన పెట్రోలింగ్,నిర్వహించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.నేరాల నియంత్రణకు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు అందజేసే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రత, భరోసా కల్పించే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్-100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీలలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## బీజేపీ అనైతిక పార్టీ పార్టీలను చీల్చడంపై కేజ్రీవాల్ ఆగ్రహం

ఇతర రాజకీయ పార్టీలను బీజేపీ ధ్వంసం చేస్తున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీని అనైతిక పార్టీగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్‌లో ఇటీవల తలెత్తిన తిరుగుబాటును ఉద్దేశించి ఆయన మంగళవారం ఈ వ్యాఖ్యలు చేశారు. 'రాజకీయ పార్టీలను విడగొట్టడం, విపక్షాన్ని బలహీన పరచడం, ఈడీని, డబ్బును దుర్వినియోగం చేయడం వంటి బీజేపీ చర్యలన్నీ ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలి' అని అన్నారు. 'జరుగుతున్నది తప్పు. ప్రజలు ఓటేసి 29 మందిని టీఎంసీ ఎంపీలుగా ఎ న్నుకొన్నారంటే ప్రజలు ఆ పార్టీని నమ్మారని అర్థం. అందు లో 20 లేదా 22 మందిని ప్రలోభపెట్టి తెలియని పార్టీకి వారు మద్దతు పలికేలా చే యడం సరైంది కాదు' అని తెలిపారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి వెంకటేష్ ప్రియా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 16**

ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న భోజనశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎ ఈ ను ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు మాట్లాడారు. భవనానికి వెంటనే పెయింటింగ్ వేయించాలని, ఆర్ ఓ ప్లాంట్ మరమ్మత్తు చేయించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలకు మంజూరైన బాలికల మూత్రశాలను వెంటనే నిర్మించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బికార్న దాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి గంగామోహన్, మండల పంచాయతీ అధికారి మహేష్, మండల విద్యాధికారి వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ప్రతి కాంట్రాక్టుకు 44 % కమీషన్!

### బీజేపీ సర్కార్ అవినీతిని వెల్లడించిన విజయ్ వడెట్టివార్

మహారాష్ట్ర అసెంబ్లీలోని కాంగ్రెస్ శాసనసభ పక్ష నాయకుడు విజయ్ వడెట్టివార్, బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం 44 శాతం కమీషన్ తీసుకుంటున్నదని ఆరోపిస్తూ తన సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను పంచుకున్నారు. అభివృద్ధి పనుల కోసం కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేలకు, అధికారులకు భారీ కమీషన్లు చెల్లించాల్సి వస్తున్నదని, దీనివల్ల ప్రభుత్వ పనుల నాణ్యత దెబ్బతింటున్నదని ఆయన ఆరోపించారు. వడెట్టివార్ విడుదల చేసిన వీడియోలో యావత్మల్ జిల్లా కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ ఉంబ్ సార్ మాట్లాడుతూ.. ఏ పనికైనా కాంట్రాక్టు పొందాలంటే కాంట్రాక్టర్లు ముందుగా ఎమ్మెల్యేకు 10 శాతం, అధికారులకు 15 శాతం కమీషన్ ఇవ్వాలని చెప్పారు. ఈ ఆరోపణలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని, ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత తీసుకురావాలని, అభివృద్ధి పనుల్లో జవాబుదారీతనం ఉండేలా చూడాలని విజయ్ డిమాండ్ చేశారు.



## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం..

- గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి..
- ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్..

**(జంగ మహేందర్ ప్రజా తీర్పు ధర్మారం) జూన్ 16**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో సోమవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన కట్ట అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు నంది మేడారం గ్రామంలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా కట్ట అశోక్ అని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలైన విషయం తెలిసింది. గాయపడిన అశోక్ ను మొదట కరీంనగర్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అక్కడి నుండి హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అశోక్ సోమవారం రాత్రి మృతి చెందారు. ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అశోక్ మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి నివాళులు అర్పించారు. రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి అడ్లూరి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు. ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట నంది మేడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్ తోపాటు ధర్మారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐదు జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా శశిభూషణ్ కాచె నియామకం

**మంథని, జూన్ 16 (ప్రజాతీర్పు):**



ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమన్వయం, పర్యవేక్షణ కోసం మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శశిభూషణ్ కాచెను ఐదు జిల్లాలకు కో-ఆర్డినేటర్‌గా నియమించారు. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పార్టీ తరఫున కార్యకర్తల అనుసంధానం, పర్యవేక్షణ, సమన్వయ బాధ్యతలను శశిభూషణ్ కాచె చేపట్టనున్నారు. మంథని పట్టణానికి చెందిన నాయకుడికి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా శశిభూషణ్ కాచె మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఐదు జిల్లాల్లో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే పార్టీ కార్యకర్తలందరినీ సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.

## ఆధార్‌ను గుర్తింపు నిరూపణ కోసమే వాడాలి

### పిటిషన్‌పై కేంద్రం, రాష్ట్రాల స్పందన కోరిన సుప్రీంకోర్టు

ఆధార్ ను పౌరసత్వం, నివా స స్థలం, చిరునామా కు రుజువుగా తప్పు గా వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందనను కోరింది. ఆధార్ వినియోగాన్ని గుర్తింపు ధ్రువీకరణ కోసమే పరిమితం చేసేలా అధికారులను ఆదేశించాలని ఈ పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు. న్యాయవాది అశిని కుమా ర్ ఉపాధ్యాయ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ వి మోహన్‌లతో కూడి న ధర్మాసనం కేంద్రం, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. పాఠశాల ప్రవేశాలు, ఆస్తి కొనుగోళ్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు పొందే ప్రక్రియలో వయస్సు, పౌరసత్వం, నివాసానికి రుజువుగా ఆధార్‌ను ఉపయోగిస్తున్నారు.

# విద్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 16**



రాష్ట్రంలో విద్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల- కళాశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి విద్యా సంవత్సరం ప్రారంభమైనందున పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన అనంతరం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో వి.ఓ. భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ప్రభుత్వ భూముల ఆక్రమణపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి వివరాలను సమీక్షించారు. మండలంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- బాధితులకు వేగవంతమైన సేవలు
- బాధితుల ఇండ్లకు వెళ్లి కేసులు నమోదు చేస్తున్నాము.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**( అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 16,**




సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు గారు ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, మరియు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు ఆదేశాలు చేశారు. బాధితులకు ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందిస్తున్నాము సంఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ అన్నారు. అర్ధరాత్రి వేళ గ్రామాలలో రాత్రి బీట్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ సిబ్బంది సంచరిస్తూ ప్రజలకు ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులతో మాట్లాడి మరి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యలపై సిబ్బంది వేగంగా స్పందించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన సందర్భంగా పోలీసు విధులపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన స్పందించి న్యాయం చేయాలని అన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై అత్యంత వేగంగా స్పందించాలని, ముఖ్యంగా సంఘటనల గురించి సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి, వారి నివాసాల నుండే ఫిర్యాదులు స్వీకరించి, అక్కడి నుండే కేసులు నమోదు చేసే విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాను కఠినంగా నిరోధించాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు మరియు గంజాయి నిర్మూలనపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ, వాటి ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. రాత్రి సమయంలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రత, రక్షణ కల్పించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు చేరువలో ఉంటూ మెరుగైన పోలీసింగ్ అందించాలని తెలిపారు. ఎస్పీ గారి వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.



## పవన్ కళ్యాణ్‌ను కలవాలనేది బాబు నిరంజన్ చివరి కోరిక

**నర్సంపేట జూన్ 16 ప్రజా తీర్పు**

చిన్నతనం నుంచే జన్యుపరమైన ఆరోగ్య సమస్యల వల్ల ఐదేళ్ల తర్వాత ఎదుగుదల ఆగిపోయి తన రెండు కిడ్నీలు పాడైపోయి నడవలేని స్థితిలో ఉన్నాడు. తన కోరికను సోషల్ మీడియా ద్వారా వ్యక్తపరచడంలో ఈ యొక్క విషయాన్ని వరంగల్ జనసేన నేతలు పవన్ కళ్యాణ్ కి చేరే విధంగా జనసేన పార్టీ అధిష్టానానికి తెలపడం జరిగింది. బాబు కోరిక మేరకు రేపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వరంగల్ ప్రస్తుతం ఆ నివాసం ఉంటున్న హనుమకొండ పగిడిపల్లి ప్రాంతానికి రాబోతున్నందున జనసేన నర్సంపేట నియోజవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్, జనసేన నేతలు బొబ్బ పృథ్వీరాజ్, ఎలబోయిన డేవిడ్ లు పరామర్శించడం జరిగింది.




## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

ప్రధానోపాధ్యాయుడు కొండ కృష్ణమూర్తి.

**చెన్నారావు పేట, జూన్ 16 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగి శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన నిర్వహించబడుతూ నాణ్యమైన విద్య అందించబడుతున్నదని చెన్నారావుపేట మండల పాపయ్య పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని పాపయ్యపేటలో మంగళవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పాఠ్యాంశ బోధన సాగుతున్నదని, ఖాన్ అకాడమీ లాంటి సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని అధునాతన రీతిలో ఏఐ టెక్నాలజీ సాయంతో పాఠ్యాంశాల బోధన సాగుతున్నదన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ ఉపాధ్యాయులు వెంకటరమణ హరి మధుబాబు షాహిద్ సిఆర్పి బాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సేవా పురస్కార్-2026 అందుకున్న సామాజిక సేవకుడు నాంతాబాద్ రాకేష్

**కోరుట్ల జూన్ 16 (ప్రజాతీర్పు)**




హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో ఆదివారం నిర్వహించిన ఘన కార్యక్రమంలో సామాజిక సేవకుడు, యువజన నాయకుడు నాంతాబాద్ రాకేష్కు రాష్ట్ర సేవా పురస్కార్-2026 అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించగా, సంస్థ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా రాకేష్‌కు అవార్డును అందజేశారు. సమాజ సేవ, యువత సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన లయన్ ఆకుల రమేష్, సమాజ అభివృద్ధికి యువత ముందుకు రావాలని, నాంతాబాద్ రాకేష్ వంటి యువ నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న నాంతాబాద్ రాకేష్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక సేవకులు, యువజన నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని రాకేష్‌ను అభినందించారు.



## పురుగు మందుల షాపు తనిఖీ

**నర్సంపేట, జూన్ 16 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నర్సంపేట పట్టణంలో పోలీసు వారు టాస్కోర్స్ మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు కలిసి రానున్న వర్షాకాలం సీజన్ నిమిత్తం పట్టణంలోని ఫెర్టిలైజర్స్ షాపుల నందు కాలం చెల్లిన పురుగుల మందులను అమ్ముతున్నారని తెలియడంతో అట్టి షాపులలో తనిఖీ చేయగా మల్లంపల్లి రోడ్డు లో ఉన్న ఆగ్రో రైతు సేవ కేంద్రం కారుకూరి భరత్ నందు =ం.1,21,93/- విలువగల కాలం చెల్లిన పురుగు మందులను మరియు నెక్కొండ రోడ్డులో ఉన్న జై కిసాన్ ఎంఐ కరీశీ ఫర్టిలైజర్ షాప్ నందు =ం. 30,240/- రూపాయల కాలం చెల్లిన పురుగుమందులను పోలీసు వారుస్వాధీనపరుచుకున్నారు.



## గీతకార్మికుడినిపరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

**నర్సంపేట, జూన్ 16 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నర్సంపేట మండలం ద్వారక పేట గ్రామానికి చెందిన గోపగాని రాజు గౌడు రోజు లాగానే తాటిచెట్టు ఎక్కుతుండగా మోకుజారి కింద పడడం జరిగినది. ఈ సంఘటనలో ఎడమ కాలు విరిగిపోయినది. వెంటనే చికిత్స నిమిత్తం హన్మకొండ లొని ఏకశీల (మాక్సి కేర్ )ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసి డెంట్ అనంతుల రమేష్ గౌడ్,నాయకులు గోపగాని వెంకట్ 8గౌడ్,శీలం వీరన్న గౌడ్,బూర్గు సాయి గౌడ్,కందుకూరి అశోక్ గౌడ్,సట్ల సతీష్ గౌడ్,గోపగాని కట్టయ్య గౌడ్,గోపగాని నాగరాజు గౌడ్,దొమ్మటి శ్రీనివాస్ గౌడ్,బోన గాని రవీందర్ గౌడ్,నర్మెట సుధాకర్ గౌడ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## హెజ్బొల్లా సంగతి సిరియాకు వదిలేయండి

- మీ కన్నా సిరియా మెరుగ్గా వ్యవహరిస్తుంది
- లెబనాన్‌లో మారణ హోమంపై ఇజ్రాయెల్ మీద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అసహనం
- అమెరికా లేకుంటే ఇజ్రాయెల్ లేదని వ్యాఖ్య
- నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలని హితవు

లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. అక్కడ హెజ్బొల్లాను ఎదుర్కోవడంలో సిరియా అంతకన్నా మెరుగ్గా వ్యవహరిస్తుందని ట్రంప్ ఇజ్రాయెల్‌కు చురకలు అంటించారు. అమెరికా లేకపోతే ఇజ్రాయెల్ లేదు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలి' అని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఖతార్ ఎమిర్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ ఇరాన్ మద్దతు గల ఉగ్రవాద గ్రూపు హెజ్బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేపట్టిన సైనిక చర్య ఇరాన్‌తో శాంతి చర్చలకు విఘాతం కలిగించిందని అన్నారు. ఇతరులందరినీ చంపకుండా ఇజ్రాయెల్ ఆ పని చేయలేదు కాబట్టి సిరియానే ఆ పని చేయాలి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇజ్రాయెల్‌కు సిరియా చిరకాల శత్రువు అన్న విషయం ట్రంప్‌నకు బాగా తెలుసు. అమెరికా, ఇరాన్ ప్రాథమిక శాంతి ఒప్పందానికి అంగీకరించిన ఒకరోజు తర్వాత వచ్చిన ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్‌ను విమర్శించే ఉద్దేశంతోనే చేసినట్లు కనిపిస్తున్నది. ఈ ఒప్పందంలో లెబనాన్‌లో సైనిక కార్యకలాపాలు ముగించడం కూడా ఉన్నట్లు ఇరాన్, పాకిస్థాన్ వాదిస్తుండగా ఇజ్రాయెల్‌కు ఇది తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నది. బీరుట్‌పై చేసిన దాడి తనకు నచ్చలేదని ఆదివారం ఇజ్రాయెల్‌కు చెప్పానని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ చాలాకాలంగా హెజ్బొల్లాతో పోరాడుతున్నది. దీనివల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఎవరినైనా వెతికేటప్పుడు ప్రతిసారీ ఒక అపార్ట్‌మెంట్ భవనాన్ని కూల్చివేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆ భవనాల్లో చాలా మంది పౌరులు ఉంటారు. వారందరూ హెజ్బొల్లా సభ్యులు కారు. ఈ విషయాన్ని నేను కచ్చితంగా చెప్పగలను అని ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు.




## అయోధ్య రాముడికి నైవేద్యంగా ఖరీదైన మామిడి

అయోధ్య బాల రాముడికి అత్యంత ఖరీదైన మామిడి పండును నైవేద్యంగా సమర్పించారు. జపాన్‌కు చెందిన మియాజాకీ ప్రపంచంలోనే ఖరీదైన మామిడి పండు. వీటి ధర కిలో రూ.2.5 నుంచి రూ.3లక్షలు. స్థానికంగా ఉండే ఓం ప్రకాశ్‌సింగ్ అనే రైతు రెండేండ్ల క్రితం ఈ మొక్కను జపాన్ నుంచి తెచ్చి నాటగా.. ఈ సీజన్‌లో పండ్లు చేతికి రావడంతో సోమవారం ఆ పండ్లను నైవేద్యంగా పెట్టారు.

## ఏఐఎంఐఎంతో పొత్తుకు అవకాశం లేదు

ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంతో పొత్తు అవకాశాలను సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తోసిపుచ్చారు. 'ఇండియా కూటమి'లో ఏఐఎంఐఎంకు చోటు దక్కే అవకాశమే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి చెక్కు చెదరకుండా ఉంటుందని, 2027 ఎన్నికలకు సమాజ్‌వాదీ, రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే యూపీలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్నది. ఆయా రాజకీయ పార్టీలు వచ్చే ఏడాది జరుగనున్న ఎన్నికల పోరు కోసం తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వంలోని ఏఐఎంఐఎం బీహార్ ఎన్నికల్లో తన ఉనికిని చాటగా, యూపీలోనూ విస్తరించడానికి ప్రయత్నిస్తున్నది.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు జూలై 15 వరకు గడువు

- హైకోర్టు కీలక ఆదేశాలు.. అనుబంధ సౌకర్యాలు యథాతథం
- జి.ఓ. 252 సవాల్ పిటిషన్లపై విచారణ.. తదుపరి వాయిదా జూలై 22కు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 16**



తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది జర్నలిస్టులకు తెలంగాణ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నెం. 252, దానికి సంబంధించిన సవరణలను సవాల్ చేస్తూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. పిటిషనర్ల తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వుల చెల్లుబాటును ప్రశ్నించారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధించిన అన్ని సౌకర్యాలను కొనసాగించాలని, జర్నలిస్టుల విధులకు ఆటంకం కలగకుండా చూడాలని కోర్టును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ హాజరై ప్రభుత్వ వైఖరిని ధర్మాసనానికి వివరించారు. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం హైకోర్టు, ప్రస్తుతం ఉన్న అన్ని అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును మరో నెల రోజుల పాటు, అంటే 2026 జూలై 15 వరకు పొడిగించాలని స్పష్టం చేసింది.

**జర్నలిస్టులకు ఊరట:**

ఈ తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడంతో పాటు, బస్ పాస్, రైల్వే రాయితీ, హెల్త్ కార్డు వంటి అక్రిడిటేషన్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సౌకర్యాలను కొనసాగించుకోగలుగుతారు. వృత్తిపరమైన బాధ్యతల నిర్వహణకు ఉన్న అనిశ్చితి తొలగిపోవడంతో మీడియా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**లెక్కలు బయటపెట్టాలని పిటిషన్**

ఈ కేసులో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ఒక ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలు చేశారు. అక్రిడిటేషన్ కోసం వచ్చిన మొత్తం దరఖాస్తులు, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్యతో పాటు వాటి తిరస్కరణకు గల కారణాలను కోర్టు ముందు ఉంచాలని ఆయన కోరారు. ఈ దరఖాస్తును తదుపరి విచారణలో ధర్మాసనం పరిశీలించనుంది.

**'ఇది తాత్కాలికమే.. పోరాటం ఆగదు"**

హైకోర్టు నిర్ణయాన్ని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ స్వాగతించారు. "జర్నలిస్టులకు ఇది పెద్ద ఉపశమనం. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. అక్రిడిటేషన్ విధానంలో పారదర్శకత కోసం, శాశ్వత పరిష్కారం కోసం మా న్యాయపోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

**తదుపరి విచారణ జూలై 22న**

ఈ కేసు తదుపరి విచారణను కోర్టు 2026 జూలై 22కు వాయిదా వేసింది. అప్పటి వరకు రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ విధులను నిర్వర్తించుకోవచ్చు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రిడిటేషన్ విధానాలు, వాటి అమలుపై ఉన్న ఆందోళనలను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

# మందగమనంలో ప్రైమరీ మార్కెట్.. నీరసించిన పబ్లిక్ ఇష్యూలు: ఈక్విరస్ క్యాపిటల్

- ఈ ఏడాది ప్రథమార్ధం 23 ఐపీవోలకే పరిమితం
- నిధుల సమీకరణ రూ.27,194 కోట్లే
- ఒడిదుడుకులు, స్థూల అనిశ్చితి పరిస్థితులతో దెబ్బ




దేశీయ ప్రైమరీ మార్కెట్‌ను మందగమనం ఆవహించింది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా వచ్చిన పబ్లిక్ ఇష్యూల సంఖ్య 23 మాత్రమే మరి. అలాగే ఈ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)లతో దాదాపు గడిచిన 6 నెలల్లో సదరు కంపెనీలు సమీకరించిన నిధులు రూ.27,194 కోట్లేనని మంగళవారం ఈక్విరస్ క్యాపిటల్ విడుదల చేసిన ఓ నివేదిక చెప్తున్నది. అయితే గత ఏడాది 103 ఐపీవోలు రాగా.. మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో మదుపర్ల నుంచి రూ.1.76 లక్షల కోట్ల నిధులను ఆయా సంస్థలు సొంతం చేసుకోవడం గమనార్హం. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావం, తద్వారా భారతీయ స్టాక్ మార్కెట్లలో చోటుచేసుకున్న ఒడిదుడుకులు, ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన స్థూల అనిశ్చిత పరిస్థితులతో కంపెనీలు ఐపీవోల కోసం ముందుకు రాలేకపోయాయని ఈ రిపోర్టులో ఈక్విరస్ పేర్కొన్నది.

### 236 ప్రతిపాదనలు

అన్నీ కుదిరితే ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించాలని ఆయా రంగాల్లోని కంపెనీలు గట్టిగానే ప్రయత్నిస్తున్నాయి. మే నెలనాటికి 236 ఐపీవో ప్రతిపాదనలు క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ గ్రీన్‌సిగ్నల్ కోసం వేచిచూస్తున్నాయి. ఇందులో 163 పరిశీలనల్ని పూర్తి చేసుకున్నట్టు ఈక్విరస్ ఈ సందర్భంగా తెలియజేసింది. అయితే ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల దృష్ట్యా కంపెనీలు నిధుల సమీకరణకు సంకోచిస్తున్నాయని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీంతో పరిస్థితులు చక్కబడేదాకా ప్రైమరీ మార్కెట్‌లో స్తబ్దత కొనసాగవచ్చని అభిప్రాయపడుతున్నారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరితే మార్కెట్‌లో ఉత్సాహం నెలకొనే వీలుందని చెప్తున్నారు. ఇప్పటికే ఆ జోష్ కనిపిస్తున్నది చూస్తూనే ఉన్నాం. అయితే ఇజ్రాయెల్ దూకుడుతో గల్ఫ్‌లో యుద్ధ వాతావరణం ఇప్పుడప్పుడే తొలగిపోకపోవచ్చన్న అనుమానాలూ ఉన్నాయి. ఈ క్రమంలోనే మెజారిటీ కంపెనీలు వేచిచూసే ధోరణిని అవలంబిస్తున్నాయన్నది విశ్లేషకుల మాట. మార్కెట్లు తిరిగి నష్టాల బాట పడితే తమ ఐపీవోలు ఆశించినంత విజయం సాధించవన్న భయాలు సంస్థల యాజమాన్యాలను వెంటాడుతున్నాయి మరి.

### జూలైలో ఎస్బీఐ ఎంఎఫ్?

వచ్చే నెల జూలైలో దేశీయంగా అతిపెద్ద ఫండ్ కంపెనీ ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్స్ తమ పబ్లిక్ ఇష్యూను ప్రారంభించాలని చూస్తున్నట్టు సమాచారం. అలాగే క్విక్ కామర్స్ యూనికార్న్ జెప్టో కూడా రంగం సిద్ధం చేస్తున్నది. ఇక ఈ నెల 19న ఇన్సూర్‌టెక్ సంస్థ టర్టిల్‌మింట్ ఫిన్‌టెక్ సొల్యూషన్స్, 23న అద్విత్ జ్యుయెల్స్ ఐపీవోలకు రానున్నాయి. ఆ తర్వాత సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్, హెక్సగాన్ న్యూట్రీషన్, వాటర్‌వేస్ లీజర్ టూరిజం లిమిటెడ్ కంపెనీలూ క్యూ కడుతున్నాయి. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ).. ఈ వారం సెబీ వద్ద తమ ప్రిలిమినరీ పేపర్స్‌ను దాఖలు చేయవచ్చని తెలుస్తున్నది. ఇదిలావుంటే విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ క్యాపిటల్ మార్కెట్లలో పెట్టుబడులకు సంశయిస్తున్నా.. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)ల ద్వారా దేశీయ రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రం పెట్టుబడులకు ఆసక్తిని కనబరుస్తూనే ఉండటం కలిసొస్తున్నది. ఇటీవలికాలంలో నెలనెలా రూ.30,000 కుపైగానే పెట్టుబడుల్ని పెడుతుండటం విశేషం.




## ఎయిర్ ఇండియాలో బేసిక్ ఫేర్.. నో మీల్స్‌తో ఆఫర్

నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న టాటా గ్రూప్ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా.. దేశీయ సర్వీసుల్లో బేసిక్ ఫేర్ కేటగిరీని పరిచయం చేసింది. అయితే ఎంపిక చేసిన మార్గాల్లోని విమానాల్లోనే ఈ సదుపాయం ఉంటుందని మంగళవారం స్పష్టం చేసింది. అంతేగాక కనీస చార్జీని ఎంచుకొన్న ప్రయాణికులకు ప్రోత్సాహక ఆహారాలు అందబోవని కూడా కంపెనీ తెలియజేసింది. కానీ టీ/కాఫీలుంటాయి. ఒకవేళ బేసిక్ ఫేర్ ప్యాసింజర్లు కోరుకుంటే.. బయలుదేరడానికి 24 గంటల ముందు మీల్స్‌ను కొనుక్కునే సౌకర్యం ఉంటుంది. వెజ్, నాన్-వెజ్, డయాబెటిక్, జైన్ వంటి మీల్స్‌ను ఎంచుకోవచ్చు. ఇక బేసిక్ ఫేర్‌తోపాటు వాల్యూ, క్లాసిక్, ఫ్లెక్స్ ఫేర్ కేటగిరీలూ అందుబాటులో ఉంటాయి. వీటిపై కాంప్లిమెంటరీ మీల్స్ ఆఫర్ ఉంటుంది. 2024లో వీటిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. కాగా, ఏ రకం చార్జీలను ఎంచుకోవాలో ప్యాసింజర్ల ఇష్టమని ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో వివరించింది. సాధారణంగా ఫుల్ సర్వీస్ క్యారియర్లు టికెట్ చార్జీల్లో భాగంగానే ప్రోత్సాహక భోజనాలను అందిస్తాయి. అదే లో-కాస్ట్ ఎయిర్‌లైన్స్ ఇందుకు అదనంగా చార్జీలను వసూలు చేస్తాయి. మొత్తానికి బేసిక్ ఫేర్.. ఎకానమీ క్లాస్‌లలో తక్కువ ఖర్చుతో వెళ్లాలనుకొనే ప్రయాణికులకు లాభదాయకంగా ఉండగలదన్న విశ్వాసాన్ని ఎయిర్ ఇండియా ఈ సందర్భంగా వ్యక్తం చేసింది. బేసిక్ ఫేర్ ప్యాసింజర్లకు 15 కిలోల చెక్డ్ బ్యాగేజ్, 7 కిలోల క్యాబిన్ బ్యాగేజ్‌లనూ అనుమతిస్తారు. గగనతల ఆంక్షలు, పెరిగిన ఇంధన ధరల దృష్ట్యా వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ బేసిక్ ఫేర్ సదుపాయాన్ని తెచ్చామని ఎయిర్ ఇండియా వర్గాలు చెప్తున్నాయి. ఇప్పటికే ఆదరణ లేని మార్గాల్లో విమాన సర్వీసులను కంపెనీ ఆపేసిన సంగతి విదితమే.




## 100 కోట్లకు 5జీ వినియోగదారులు.. 2031 నాటికి చేరుకునే అవకాశం: ఎరిక్‌సన్ నివేదిక

దేశవ్యాప్తంగా 5జీ వినియోగదారులు వాయువేగంతో దూసుకుపోతున్నారు. 2031 నాటికి 5జీ సబ్‌స్క్రిప్షన్ 110 కోట్లకు చేరుకోనున్నట్లు స్వీడన్‌కు చెందిన టెలికాం దిగ్గజం ఎరిక్‌సన్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దేశీయంగా వినియోగిస్తున్న టెలికాం సేవల్లో 81 శాతం మంది 5జీ సేవలు వినియోగించనున్నట్టు పేర్కొంది. గతేడాది చివరినాటికి దేశీయంగా 43 కోట్ల మంది 5జీ వినియోగదారులు ఉండగా, మొత్తం వినియోగదారుల్లో వీరివాటా 35 శాతంగా ఉన్నదని తెలిపింది. అలాగే డాటా వినిమయం రెండింతలు పెరగనున్నదని వెల్లడించింది. ప్రస్తుతం నెలకు 37 జీబీల డాటాను వినియోగిస్తున్న మొబైల్ వినియోగదారులు 2031 నాటికి 70 జీబీలకు చేరుకోనున్నదని అంచనా. దేశవ్యాప్తంగా తక్కువ ధరకే 5జీ స్మార్ట్‌ఫోన్లు లభించనుండటం ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. ప్రస్తుతం టాప్‌గేర్‌లో దూసుకుపోతున్న 4జీ సబ్‌స్క్రైబర్లు 2031 నాటికి భారీగా పడిపోనున్నట్టు నివేదిక వెల్లడించింది. 2025లో 57 కోట్ల మంది 4జీ వినియోగదారులు ఉండగా, 2031 నాటికి 16 కోట్లకు తగ్గనున్నారని అంచనావేస్తున్నది. ఈ సందర్భంగా ఎరిక్‌సన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నితిన్ బన్సల్ మాట్లాడుతూ..భారత్‌లో 5జీ మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు విస్తరణ వేగవంతంగా దూసుకుపోతున్నదని, 5జీ మౌలిక సదుపాయాలకు టెలికాం సంస్థలు పెద్దపీట వేయడం, డిజిటల్ ఇండియాలో భాగంగా పరిశోధనా రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం ఇందుకు కారణమైందన్నారు.

## పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవాలా? అప్లికేషన్లు, ఏటీయం కార్డు లేకుండా ఎలా తీసుకోవాలో తెలుసా

భారతదేశంలోని కోట్ల మంది ఉద్యోగుల ఆర్థిక భవిష్యత్‌కు రక్షణగా నిలిచే ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఙూఖీూ), ఒక చారిత్రాత్మక మార్పునకు శ్రీకారం చుట్టింది. పీఎఫ్ డబ్బులు డ్రా చేయాలంటే కంపెనీల చుట్టూ తిరగడం, వారాల తరబడి దరఖాస్తుల ఆమోదం కోసం వేచి చూడటం వంటి కష్టాలకు ఇక స్వస్తి పలకవచ్చు. 'ఈపీఎఫ్ 3.0' (ఙూఖీూ 3.0) పేరుతో అందుబాటులోకి వస్తున్న ఈ సరికొత్త డిజిటల్ వ్యవస్థ, ఉద్యోగుల జీవితంలో ఒక అద్భుతమైన మార్పును తీసుకురానుంది. ప్రస్తుత విధానంలో పీఎఫ్ క్లెయిమ్ చేసిన తర్వాత కేవైసీ వెరిఫికేషన్, కంపెనీ ఆమోదం వంటి ప్రక్రియల వల్ల డబ్బులు రావడానికి కనీసం 7 నుంచి 10 రోజుల సమయం పడుతోంది. ముఖ్యంగా ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువ మొత్తం డ్రా చేయాలంటే మాన్యువల్ వెరిఫికేషన్ తప్పనిసరి. కానీ, కేంద్ర కార్మిక శాఖ రూపొందించిన ఈపీఎఫ్ 3.0 పూర్తిగా పేపర్‌లెస్ మరియు డిజిటల్ విధానం. ఇకపై డాక్యుమెంట్ సమస్యలు, క్లెయిమ్ రిజెక్షన్ల ఇబ్బందులు ఉండవు.

### ఏటీఎం ద్వారా నగదు పొందే విధానం..

ఈ విధానంలో డబ్బులు తీసుకోవడం అత్యంత సులభం. దీని కోసం ఎటువంటి ప్రత్యేక దరఖాస్తు ఫారమ్‌లు అవసరం లేదు. మీ స్మార్ట్‌ఫోన్‌లోని 'ఉమాంగ్' (ఖహీూచీ+) యాప్ ద్వారా మీ ఖాతా బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోండి.

మీకు కావాల్సిన మొత్తాన్ని ఎంచుకున్న వెంటనే, యాప్‌లో ఒక 'క్యూఆర్ కోడ్' (ఁ= జశీస్ష) కనిపిస్తుంది. యూపీఐ (ఖూ×) సదుపాయం ఉన్న ఏటీఎం వద్ద ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, నగదు మీ చేతికి వస్తుంది. లేదా నేరుగా బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు.




### పెన్షన్ పై ప్రభావం ఉంటుందా?

పీఎఫ్ డబ్బులు డ్రా చేస్తే భవిష్యత్తులో వచ్చే పెన్షన్ తగ్గిపోతుందేమోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై కేంద్రం స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. ఈ ఏటీఎం విత్‌డ్రాయల్ సదుపాయం కేవలం మీ పీఎఫ్ ఖాతా బ్యాలెన్స్‌కు మాత్రమే వర్తిస్తుంది. మీ వాటా, యజమాని వాటా ఇందులో ఉంటాయి కానీ, పెన్షన్ డబ్బులు మాత్రం పూర్తిగా సురక్షితం. ఈపీఎఫ్ నుంచి డబ్బులు తీసుకున్నా మీ సర్వీస్ రికార్డులో ఎలాంటి మార్పు ఉండదు. పదేళ్ల సర్వీస్ పూర్తి కాగానే పెన్షన్ పొందడానికి మీరు అర్హులు.

అత్యవసర ఆరోగ్య అవసరాల కోసం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల కోసం ఇకపై ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేదు. మీ సొమ్మును మీరు ఏ క్షణమైనా పొందేలా కేంద్రం కల్పించిన ఈ వెసులుబాటు, ఉద్యోగులకు గొప్ప ఊరటనిస్తోంది. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, క్లిష్ట సమయాల్లో అండగా నిలిచే ఈ డిజిటల్ వ్యవస్థను ప్రతి ఉద్యోగి వినియోగించుకోవాలి. ఈపీఎఫ్ 3.0తో మీ ఆర్థిక ప్రయాణం మరింత సులభతరం కానుంది.



## భారీగా లాభపడిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలతో కళకళలాడుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు చల్లబడుతుండటంతో వరుసగా మూడు రోజుల్లో సూచీలు పరుగులు పెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు క్రూడాయిల్ ధరలు దిగిరావడం మదుపర్లలో ఉత్సాహాన్ని నింపింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 544.15 పాయింట్లు అందుకొని 76,808.48 వద్ద ముగిసింది. ఐటీ, ఎనర్జీ, బ్యాంకింగ్ రంగ సూచీల నుంచి లభించిన మద్దతుతోనే సూచీలు భారీగా లాభపడ్డాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 135.25 పాయింట్లు అందుకొని 23,989.15 వద్ద స్థిరపడింది. గత మూడు సెషన్లలో సెన్సెక్స్ 2,975.93 పాయింట్లు లేదా 4 శాతం , నిఫ్టీ 827.55 పాయింట్లు లేదా 3.57 శాతం చొప్పున బలపడ్డాయి.

## 19న ఈపీఎఫ్‌వో ఆధ్వర్యంలో 'పీఎం-వీబీఆర్‌వై ఉత్సవ్'




ఈ నెల 19న సంగారెడ్డి ఈపీఎఫ్‌వో రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో 'ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్‌వై) ఉత్సవ్' నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఈపీఎఫ్‌వో అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)లో జరుగనున్న ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను ఉద్దేశించి ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఉపాధి, సామాజిక భద్రత వికసిత్ భారత్‌కు ఏ విధంగా దోహదపడుతాయో అనే విషయంపై మోదీ ఈ కార్యక్రమంలో వివరించనున్నారు. హైదరాబాద్ ఐఐటీలో జరిగే ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, పాశమైలారంలోని అపిటోరియో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ రిసెర్చ్ సెంటర్-2 ఆడిటోరియంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరుకానున్నట్టు అధికారులు వెల్లడించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఈపీఎఫ్‌వో అధికారులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్టు తెలిపారు.




## ఆభరణాల ఎగుమతులు డౌన్

దేశీయ జెమ్స్ అండ్ జ్యువెల్లరీ ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. మే నెలకుగాను 2.49 శాతం తగ్గి 2,047.89 మిలియన్ డాలర్లు (రూ.19, 573.96 కోట్లు)కు పరిమితమయ్యాయనని జెమ్ అండ్ జ్యువెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) వెల్లడించింది. బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి కొనసాగుతుండటం, సరఫరా వ్యవస్థలో నెలకొన్న అవాంతరాలతో ఎగుమతులు నీరసించాయని పేర్కొంది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో 2,100.21 మిలియన్ డాలర్ల ఆభరణాలు ఎగుమతి అయ్యాయి. గత నెలలో మొత్తంగా బంగారు ఆభరణాల ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 14.75 శాతం తగ్గి 758.44 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు వెల్లడించింది.




## బీవోబీ గోల్డెన్ గోల్ డిపాజిట్ స్కీమ్

ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) ప్రత్యేకంగా డిపాజిట్ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'బీవోబీ గోల్డెన్ గోల్ డిపాజిట్ స్కీమ్'పేరుతో ప్రకటించిన ఈ స్కీమ్ 555 రోజుల కాలపరిమితితో 7.40 శాతం వరకు వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నది. దీంట్లో సాధారణ ప్రజలకు 6.75 శాతం వడ్డీని చెల్లించనున్న బ్యాంక్..సీనియర్ సిటిజన్లకు 7.25 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.35 శాతం, నాన్-కాలబుల్ డిపాజిట్లపై 7.40 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది. రూ.3 కోట్ల లోపు రిటైల్ టర్మ్ డిపాజిట్లకు మాత్రమే ఈ వడ్డీ వర్తించనున్నదని బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీనా వాహెద్ తెలిపారు.

## బొండాడకు 1,338 కోట్ల ఆర్డర్




బొండాడ ఇంజినీరింగ్‌కు సోలార్ ఈపీసీ విభాగం నుంచి మరో అతిపెద్ద ఆర్డర్ లభించింది. ఎన్‌టీపీసీ రెన్యువబుల్ ఎనర్జీ నుంచి రూ.1,338 కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్టు కంపెనీ పేర్కొంది. ఈ ఆర్డర్‌లో భాగంగా ఎన్‌టీపీసీ ఉత్తరప్రదేశ్‌లో నిర్మించతలపెట్టిన 250 మెగావాట్ల సోలార్ పీవీ ప్రాజెక్టులో ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ నిర్వహించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ప్రాజెక్టు విలువ రూ.1,338 కోట్ల స్థాయిలో ఉంటుందని, దీనిని వచ్చే 18 నెలల్లో పూర్తి చేయాల్సివుంటుందని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంతో బొండాడ ఇంజినీరింగ్ సోలార్ ఈపీసీ ఆర్డర్ బుకింగ్ 5.5 గిగావాట్లకు చేరుకోనుండగా, అలాగే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఆర్డర్ బుకింగ్ కూడా 1.1 గిగావాట్లకు చేరుకోనున్నట్టు ప్రకటించింది.

## బాధల సముద్రం దాటి..
# సాకర్ ప్రపంచంలో బ్లూ షార్క్స్ ప్రకంపనలు

**కాబో వెర్డె.. ఆరు లక్షల జనాభా కూడా లేని దేశం. భూభాగం చూస్తే ప్రపంచంలో రెండో చిన్న దేశం.. వనరులు పరిమితం.. కరువు కొరల్లో అక్కడ జీవనమే గగనం..ఇలాంటి పరిస్థితుల నుంచి ఆ దేశం ఫిఫా ప్రపంచకప్‌నకు అర్హత సాధించడమే అద్భుతం. అలాంటిది సాకర్‌లో శక్తివంతమైన జట్లలో ఒకటైన స్పెయిన్‌ను నిలువరించిన కాబో అందరి ప్రశంసలు అందుకుంది . బ్లూ షార్క్స్ (నీలి తిమింగలాలు) గా పేరొందిన కాబో టీమ్ ఫిఫా కప్‌లో తమ అరంగేట్రం మ్యాచ్‌లోనే మాజీ చాంపియన్‌ను వణికించి సాకర్ ప్రపంచంలో ప్రకంపనలు పుట్టించింది. ఆఫ్రికా ఖండంలోని ఈ చిరు దేశ నేపథ్యం, జట్టు ప్రయాణం అత్యంత ఆసక్తికరం!**



ప్రపంచ పటంలో కొన్ని మ్యాప్‌లు కాబో వెర్డెను అసలు గుర్తించనే లేవు. ఆఫ్రికా ఖండంలోని అట్లాంటిక్ మహాసముద్రంలో విసిరేసినట్లు ఉండే 10 చిన్న ద్వీపాల సముదాయమే ఈ దేశం. 1462 నుంచి 1975 వరకు దాదాపు 513 ఏండ్ల పాటు పోర్చుగల్ పాలనలో నలిగింది. సొంత దేశంలో ఉన్న జనాభా కంటే నెదర్లాండ్స్, పోర్చుగల్, అమెరికాలో నివసిస్తున్న కాబో వెర్డె ప్రవాసుల సంఖ్యే (15 నుంచి 20 లక్షలు) ఎక్కువ. దీనికి కారణం అక్కడి దుర్భర వాతావరణం. ఆ దేశంలో అస్సలు వర్షాలు పడవు. ఉపాధి కోసం వలసలు సహజం. 19వ శతాబ్దంలో తిమింగలాల వేట కోసం వెళ్లిన అమెరికా నౌకల ద్వారా కాబోవెర్డె ప్రజలు పలు దేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. వనరులు లేని ఆ ప్రజలకు ఫుట్‌బాల్ మాత్రమే మిగిలిన ఏకైక ఆత్మగౌరవంగా మారింది. సముద్ర తీరాల వెంబడి, చిన్న పట్టణాల్లోని ఇసుక మైదానాల్లో ఫుట్‌బాల్ ఆడుతూ పెరిగిన యువతే ఈ రోజు జాతీయ జట్టుకు కొండంత బలం అయ్యారు. మరోవైపు పోర్చుగల్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో స్థిరపడిన కాబో వెర్డె మూలాలున్న ఆటగాళ్లు సైతం జాతీయ జెర్సీ ధరించేందుకు ముందుకొచ్చారు. ఈ అరుదైన కలయికతో ఏర్పడిన జట్టే 'బ్లూ షార్క్స్'.

### ప్రతీ మ్యాచ్‌ను యుద్ధంలా..

ప్రపంచకప్ అర్హత పోటీలు ప్రారంభమైనప్పుడు కాబో వెర్డెను పెద్దగా ఎవరూ పరిగణనలోకి తీసుకోలేదు. ఆఫ్రికా ఖండంలోని బలమైన జట్ల మధ్య ఈ చిన్న దేశం నిలబడగలదా అనే సందేహాలే ఎక్కువగా వినిపించాయి. కానీ బ్లూ షార్క్స్ ప్రతి మ్యాచ్‌ను యుద్ధంలా తీసుకున్నారు. స్వదేశంలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో నెగ్గడమే కాకుండా ప్రత్యర్థుల మైదానాల్లోనూ పంజా విసిరారు. క్రమశిక్షణతో కూడిన డిఫెన్స్, మెరుపు వేగంతో చేసే దాడులు, ఆటగాళ్ల మధ్య గొప్ప సమన్వయం కాబోవెర్డె ప్రధాన బలాలు. ఆఫ్రికా క్వాలిఫయర్స్‌లో బలమైన కామెరూన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచకప్‌కు అర్హత సాధించిన రోజు కాబో వెర్డె ద్వీపాలన్నీ సంబరాల్లో మునిగిపోయాయి.

### మహాశక్తిని నిలువరించి..

తొలిసారి ఫిఫా ప్రపంచకప్‌నకు అర్హత సాధించిన కాబో వెర్డెకు ఆరంభ పోరులోనే మాజీ ప్రపంచ చాంపియన్ స్పెయిన్‌తో అసలు పరీక్ష ఎదురైంది. స్పెయిన్ జట్టులో ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. బంతిపై ఆధిపత్యం, పాస్‌లతో ఆటను నియంత్రించే నైపుణ్యం,అనుభవం అన్నీ ప్రత్యర్థికే అనుకూలంగా కనిపించాయి. దాంతో స్పెయిన్ గెలవడం పక్కా.. అది ఎన్ని గోల్స్ తేడాతో చూడాలని అంతా అనుకున్నారు. కానీ మైదానంలో కాబో వెర్డె ఆటగాళ్లు వేరే కథ రాశారు. ఫస్ట్ విజిల్ నుంచి లాస్ట్ విజిల్ వరకు అసాధారణ క్రమశిక్షణతో ఆడారు. స్పెయిన్ వరుస దాడులు చేసినప్పటికీ రక్షణలో ఎక్కడా వెనక్కి తగ్గలేదు. గోల్ కీపర్ వొజిన్హా కీలక సేవ్‌లతో ప్రత్యర్థిని నిరాశపరిచాడు. ప్రతి టాకిల్, ప్రతి క్లియరెన్స్, ప్రతి అడ్డుకట్టలో కాబోవెర్డె ఆటగాళ్లలో కసి, పట్టుదల కనిపించింది. 90 నిమిషాల పోరాటం అనంతర ఫలితం స్పెయిన్ జట్టుకు నిరాశకలిగించే డ్రానే కావొచ్చు. కానీ, కాబో వెర్డెకు అది చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ప్రపంచకప్ వేదికపై తొలి మ్యాచ్‌లోనే ఒక ఫుట్‌బాల్ మహాశక్తిని నిలువరించడం ద్వారా బ్లూ షార్క్స్ టీమ్ సాకర్ ప్రపంచానికి గట్టి సందేశం పంపాయి. జనాభా పరిమాణం.. దేశ విస్తీర్ణం కాదు.. అవకాశాలను ఎలా వినియోగించుకుంటామన్నదే విజయాన్ని నిర్ణయిస్తుందని నిరూపించింది. ఈ ఫలితంతో కాబో వెర్డె ఇప్పటికే సాకర్‌లో ఓ చరిత్రను లిఖించింది. ఇకపై ఆ జట్టు సాధించేదంతా బోనస్!



### కాబోలో రొనాల్డో కుటుంబ మూలాలు

ఫుట్‌బాల్ ప్రపంచ దిగ్గజం, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డోకు కాబో వెర్డెతో రక్తసంబంధం ఉంది. రొనాల్డో తండ్రి వైపు ముత్తాత కాబో వెర్డెలోని 'శావో విసెంటి' ద్వీపానికి చెందినవారు కావడం గమనార్హం.

### 40 ఏండ్ల వయసులో..

స్పెయిన్ కొట్టిన 27 దాడులను ఒంటిచేత్తో అడ్డుకుని, 7 అద్భుతమైన సేవ్‌లతో హీరోగా నిలిచిన 40 ఏండ్ల వెటరన్ గోల్‌కీపర్ వోజిన్హా ఇప్పుడు ప్రపంచకప్ స్టార్‌గా మారిపోయాడు. ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ కెరీర్‌ను 25 ఏండ్ల లేటు వయసులో ప్రారంభించిన వోజిన్హా ఈ ప్రపంచకప్‌లో ఆడుతున్న ఓల్డెస్ట్ ప్లేయర్ల జాబితాలో రొనాల్డో (41 ఏండ్లు) తర్వాత రెండో స్థానంలో ఉన్నాడు. కానీ వయసుతో సంబంధం లేకుండా జట్టును ముందుండి నడిపించి, ప్రపంచ వేదికపై తన దేశ కలను నిజం చేశాడు. మ్యాచ్‌కు ముందు అతని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కేవలం 50 వేల లోపు ఉన్న ఫాలోవర్ల సంఖ్య.. ఆట ముగిసిన కొద్దిసేపటికే 24 లక్షలకు పెరిగింది.




# భారీ విజయంపై నజర్

### నేడు నెదర్లాండ్స్‌తో భారత్ ఢీ శ్రీ రా. 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరో పోరుకు సిద్ధమైంది. బుధవారం లీడ్స్ వేదికగా నెదర్లాండ్స్‌తో టీమిండియా తలపడనుంది. మెగాటోర్నీ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన హర్మన్‌ప్రీత్‌కౌర్ కెప్టెన్సీలోని భారత్ అదే జోరు కొనసాగిస్తూ డచ్ టీమ్ భరతం పట్టాలని చూస్తున్నది. అంతర్జాతీయ టీ20ల్లో తొలిసారి ముఖాముఖి తలపడుతున్న ఇరు జట్లు సత్తాచాటేందుకు పట్టుదలతో ఉన్నాయి. అయితే భారత్ కొన్ని విభాగాల్లో మెరుగు కావాల్సిన అవసరమున్నది. యువ ఓపెనర్ షెఫాలీ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది 12 టీ20 మ్యాచ్‌ల్లో 266 పరుగులకే పరిమితమైంది. మిడిలార్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్, భారతి ఫల్మాలి బ్యాట్లు ఝులిపించాల్సి ఉంది. తనదైన రోజున రీచా ఘోష్ స్థాయికి తగ్గ ఆటతీరు కనబరుస్తుండగా, ఆల్‌రౌండర్ దీప్తిశర్మ బ్యాటింగ్‌లో ఆకట్టుకోవాల్సి ఉంది. బుధవారం జరిగే ఇతర మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా-పాకిస్థాన్ తలపడనున్నాయి.

## టీజీ20 లీగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్



ఐపీఎల్ తరహాలో తెలంగాణలో తొలిసారి నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ టైటిల్ స్పాన్సర్ హక్కులు శ్రీనిధి యూనివర్సిటీ దక్కించుకుంది. 8 ఫ్రాంచైజీ జట్లతో జరిగే మెగా లీగ్‌కు ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాడని హెచ్‌సీఏ సెక్రటరీ జీవన్ రెడ్డి, లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ఆగం రావు మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. టైటిల్ స్పాన్సర్‌గా తొలి సీజన్‌కు శ్రీనిధి రూ. 3 కోట్లు, రెండో సీజన్‌కు రూ. 5 కోట్లు, మూడో ఏడాది రూ. 7 కోట్లు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నామని జీవన్ రెడ్డి వెల్లడించారు. తొలి సీజన్ విన్నర్‌కు రూ. 1 కోటి, రన్నరప్‌కు రూ. 50 లక్షలు, 3,4వ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 25 లక్షల చొప్పున నగదు బహుమతి అందిస్తామని పేర్కొన్నారు. టోర్నీ షెడ్యూల్‌ను కూడా ప్రకటించారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మినహా ఐపీఎల్ రూల్స్ అన్నీ టీజీ20లో ఉంటాయని ఆగం రావు తెలిపారు. ఈ నెల 21న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఆరంభ మ్యాచ్‌లో పాలమూరు స్ట్రయికర్స్, ఖమ్మం ఏసెస్ జట్లు పోటీపడనున్నాయి.

### బీసీసీఐ అనుమతి లేకుంటే తిలక్, సిరాజ్ వస్తారా?

ఈ టోర్నీకి బీసీసీఐ అనుమతి లేదని జరుగుతున్న ప్రచారాన్ని జీవన్ రెడ్డి, ఆగం రావు అన్నారు. బోర్డు అనుమతి లేకపోతే తిలక్ వర్మ, సిరాజ్ లాంటి టీమిండియా క్రికెటర్లు టోర్నీలో పాల్గొనేందుకు ఎందుకు ముందుకు వస్తారని ప్రశ్నించారు. లీగ్ ఆరంభానికి ముందే అన్ని ఫ్రాంచైజీల ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్ బీసీసీఐ అవినీతి నిరోధక యూనిట్ (ఏసీయూ) కంట్రోల్‌లోకి వెళ్తారని చెప్పారు.



## 120 కోట్ల బడ్జెట్.. 163 నిమిషాల సినిమా.. కట్ చేస్తే.. బాక్సాఫీస్, ఓటీటీలను షేక్ చేసింది..

ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో 163 ??నిమిషాల నిడివి గల ఒక చిత్రం ఆధిపత్యం చెలాయిస్తోంది. విడుదలైన వెంటనే, ఈ చిత్రం మరో తొమ్మిది చిత్రాలను అధిగమించి టాప్ 10 జాబితాలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 120 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ఈ హారర్-కామెడీ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పుడు బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఓటీటీలో సైతం రికార్డులు తిరగరాస్తుంది. ఇంతకీ ఆ సినిమా పేరేంటో తెలుసా.. ? ఓటీటీ ప్రపంచంలో టాప్ 10 సినిమాల జాబితా నిరంతరం మారుతూ ఉంటుంది. ఒక కొత్త సినిమా విడుదల కాగానే, అది నంబర్ వన్ స్థానం కోసం పోటీ పడటం మొదలుపెడుతుంది. ఇప్పుడు ఓటీటీలో ఇటీవల విడుదలైన ఒక కొత్త హారర్-కామెడీ చిత్రం సంచలనం సృష్టించింది. మనం మాట్లాడుకుంటున్నది అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్‌ల చిత్రం 'భూత్ బంగ్లా'. అక్షయ్ కుమార్ , ప్రియదర్శన్ జంట "హేరా ఫేరి, "భూల్ భులయ్యా," "గరమ్ మసాలా" వంటి ఐకానిక్ కామెడీ చిత్రాలను అందించారు. 14 సంవత్సరాల తర్వాత ఈ జంట తిరిగి రావడం ప్రత్యేకంగా చెప్పాల్సిందే. అక్షయ్ కుమార్, మిథిలా పాల్కర్‌లతో పాటు, ఈ చిత్రంలో టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామికా గబ్బి, జిషు




సేన్‌గుప్తా, అస్రాని కూడా కీలక పాత్రల్లో నటించారు. రాజ్‌పాల్ యాదవ్ , పరేష్ రావల్‌ల కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన బలం. అక్షయ్ కుమార్ కామెడీ అసమానమైనది. అతని గత పది చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలవ్వడం లేదా సగటుగా నిలవడంతో, ఈ చిత్రంతో అక్షయ్ కుమార్ అద్భుతమైన పునరాగమనం చేయడం గమనార్హం. భూత్ బంగ్లా సినిమా కథ, తమ పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన ఒక పాత రాజభవనాన్ని పొందిన అర్జున్ (అక్షయ్ కుమార్), అతని సోదరి మీరా (మిథిలా పాల్కర్) చుట్టూ తిరుగుతుంది. ఆ రాజభవనం శపించబడిందని, పెళ్లికూతుళ్లను మాయం చేసే వధుసూర్ అనే ప్రమాదకరమైన రాక్షసుడు అక్కడ తిరుగుతున్నాడని స్థానిక గ్రామస్తులు హెచ్చరిస్తారు. అర్జున్ వీటన్నింటినీ మూఢనమ్మకంగా కొట్టిపారేసి, తన సోదరికి రాజభవనంలో వివాహాన్ని ఏర్పాటు చేస్తాడు. పెళ్లి వేడుకల సమయంలో జరిగే విచిత్రమైన, భయానక సంఘటనలు ఎదురవుతాయి.



## ఆగస్టు నుంచి నిరవధికంగా 'కల్కి 2'

ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' సినిమా దేశవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. దాదాపుగా 11వందలకోట్ల వసూళ్లను ఈ సినిమా రాబట్టింది. దాంతో 'కల్కి2'పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే 'కల్కి 2' రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకున్నది. అయితే.. ఎక్కువ భాగం ప్రభాస్ లేని సన్నివేశాలనే దర్శకుడు నాగ్‌అశ్విన్ చిత్రీకరించారు. ఇక ఆగస్ట్ నుంచి ప్రభాస్ సన్నివేశాలను షూట్ చేసేందుకు నాగ్‌అశ్విన్ ప్లాన్ చేస్తున్నారట. ఆగస్ట్ రెండోవారం నుంచి మొదలయ్యే ఈ షెడ్యూల్ మూడు నెలల పాటు నిరవధికంగా జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే 'ఫౌజీ' షూటింగ్‌ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్.. ఆగస్టు నుంచి 'కల్కి 2'కు డేట్స్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు తెలిసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తవుతుందట.



లంగాఓణీలో హీరోయిన్ బింధుమాధవి

## తండ్రి దర్శకత్వంలో కొడుకు హీరోగా ఎంట్రీ.. రజినీకాంత్ కుటుంబం నుంచి మరోతరం..



సూపర్ స్టార్ రజినీకాంత్ కుటుంబం నుంచి మరో తరం చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతుందనే వార్త ఇప్పుడు కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. రజినీకాంత్ వారసత్వాన్ని అందుకుంటూ మూడో తరం నుంచి వస్తున్న ఆ హీరో ఎవరో తెలుసా.. ఇప్పటికే రజినీకాంత్ కుటుంబం నుంచి ఐశ్వర్య, సౌందర్య దర్శకురాలిగా గుర్తింపు తెచ్చుకోగా.. ధనుష్ నటుడిగా గ్లోబల్ వైడ్‌గా అదరగొడుతున్నారు. వైవిధ్యమైన నటనతో దేశవ్యాప్తంగా అశేష అభిమానులను సంపాదించుకున్న తమిళ స్టార్ హీరో ధనుష్. కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా, గాయకుడిగా చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. ఇప్పటికే కొన్ని అద్భుతమైన సినిమాలను తెరకెక్కించి విలక్షణ దర్శకుడిగా నిరూపించుకున్న ధనుష్, ఇప్పుడు తన ఐదవ దర్శకత్వ ప్రాజెక్ట్‌తో సరికొత్త సాహసానికి సిద్ధమవుతున్నారు. తాజా సమాచారం ప్రకారం, ధనుష్ తన పెద్ద కుమారుడు 'యాత్ర' (ఫోటో)ను వెండితెరకు హీరోగా పరిచయం చేయబోతున్నారు. గత కొద్దిరోజులుగా యాత్ర సినీ రంగ ప్రవేశంపై సామాజిక మాధ్యమాల్లో అనేక ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల జరిగిన ఓ సినిమా ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడుతూ, తన కుమారుడికి ఇంకా 19 ఏళ్లేనని, ఇప్పుడే ఏమీ చెప్పలేమని దాటవేసినప్పటికీ, తాజాగా అందుతున్న నివేదికలు ఈ క్రేజీ విషయాన్ని మాత్రం కన్ఫార్మ్ చేస్తున్నాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020